తెలుగు డిజిటల్ న్యూస్
సిరి ....People Voice
విలేకరులు కావలెను
మొదటి సారిగా ఉమ్మడి మెదక్ జిల్లా కోసమే ప్రారంభమై ప్రాంతీయ వార్తలకు అత్యధిక ప్రాధాన్యమిస్తున్న
సిరి దిన పత్రిక మరియు చానెల్ కు జిల్లా, నియోజకవర్గ మరియు మండలాల వారీగా పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఎటువంటి యాడ్స్ టార్గెట్ ఉండదు నెల నెల డబ్బులు కట్టాల్సిన అవసరం లేదు.
కేవలం నిర్భయంగా, నిర్మోహమాటంగా అవినీతి, అభివృద్ధి పై ప్రజా కోణంలో ధైర్యంగా వార్తలు రాయగలిగే విలేకరులు కావలెను.
సిరి TV ...People Voice
ఫోన్ నెం : 99897 78881, 9697 88 99 22

www.siridaily.com
తెలుగు డిజిటల్ న్యూస్
# సిరి
...People Voice
ఆదివారం, డిసెంబర్ 22, 2024 | సంపుటి-1 సంచిక-11 | పేజీలు - 4



4

## ఉపరాష్ట్రపతి పర్యటన విజయవంతం చేయాలి

- 25న కౌడిపల్లిలోని కృషి విజ్ఞాన కేంద్రానికి రాక
- పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి
- అధికారులు సమన్వయం పాటించాలి
- జిల్లా కలెక్టర్, ఎస్పీకి సీఎస్ శాంతికుమారి ఆదేశాలు
- ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు
- ఆర్గానిక్ వ్యవసాయంపై స్టాళ్ల ఏర్పాటు
- రైతులతో నేరుగా మాట్లాడనున్న ఉప రాష్ట్రపతి
- మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్



## నాకూ వాటా కావాలి!


### అక్రమార్కులకు ముఖ్య నేతల హుకుం

- చీకటి దందాలే టార్గెట్‌గా అడుగులు
- పెట్టుబడి లేకుండా వాటా కావాలని ఒత్తిళ్లు
- పలు నియోజకవర్గాల్లో ఇసుక, మట్టి తవ్వకాలకు రేటు ఫిక్స్
- నేరుగా అసిస్టెంట్లతో కార్యకలాపాలు
- ఉమ్మడి జిల్లాలో కీలక నేతల నిర్వాహకం

2

‘మీరు అక్రమంగా సంపాదించడం లేదా ? మాక్కూడా ఇస్తే ఏమమవుతుంది ? మేం సహకరిస్తాం కదా..దందా మీకే ఈజీ అవుతుంది..అవసరమైతే రేటు మరింత పెంచడం..ఇండ్లు కట్టుకునే వారు ఎలా అయినా తీసుకుంటారు..మాకు, మా అనుచరులకు ఇవ్వకుంటే మీ దందా నడవదు..’ ఇది ఇసుక దందా నిర్వాహకులతో ఓ నియోజకవర్గ ముఖ్యనేత అన్న మాటలివి.. ‘నాకు షేర్ ఇవ్వాలి.. నా వాళ్ళకు ముట్టజెప్పాలి. లేకుంటే పనులెట్ల ముందుకు సాగుతవో చూస్తా.. మీరు సంపాదించుకుంట లేరా..అంతా నాణ్యతతో చేస్తారా..?’ ఓ కాంట్రాక్టర్ తో అధికార పార్టీ నాయకుడి హుకుం..

(ప్రత్యేక ప్రతినిధి – సిరిన్యూస్)



### నేడు మెదక్ జిల్లాకు గవర్నర్ రాక

- మెదక్ చర్చిలో ప్రార్థనలు, ఏడుపాయల దుర్గమ్మను దర్శించుకోనున్న గవర్నర్
- ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ రాహుల్‌రాజ్



4



## అంతర్ రాష్ట్ర డ్రగ్స్ ముఠా అరెస్టు

- పటాన్‌చెరులో రూ.కోటి విలువైన డ్రగ్స్ పట్టివేత
- నూతన సంవత్సర వేడుకల కోసం హైదరాబాద్ లో విక్రయించేందుకు ప్రయత్నం
- ఇద్దరు నిందితుల అరెస్టు
- వివరాలు వెల్లడించిన సంగారెడ్డి ఎస్పీ చెన్నూరు రూపేష్

3




## అమిత్ షా రాజీనామా చేయాలి

- అంబేద్కర్‌ను అవమానిస్తే జాతిని అవమానించినట్లే
- దేశ ప్రజలను క్షమాపణ కోరాలి
- బీజేపీ రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తోంది
- రాజ్యాంగాన్ని కాపాడుకుందాం
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

వివరాలు 4లో




### ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ఏవీఎన్ఎల్

## చైర్మన్స్ కప్ 2024 ముగింపు వేడుకలు

**సంగారెడ్డి, డిసెంబర్ 21(సిరిన్యూస్)** మెదక్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ఏవిఎన్ఎల్ యూనిట్ ఈనెల 17 నుండి 21 వరకు ఏవిఎన్ఎల్ చైర్మన్స్ కప్ 2024 ముగింపు ఉత్సవాలను శనివారం నిర్వహించింది. ఏవీఎన్ఎల్ అనేది రక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని 1వ డిఫెన్స్ పిఎస్ యు, దీనిలో ఏవీఎన్ఎల్ అన్ని ఉద్యోగుల నుండి కార్పొరేటీకరణ తర్వాత క్రీడా ఈవెంట్‌లను నిర్వహిస్తుంది. వేర్వేరుగా నిర్వహిస్తున్న 16 రకాల గేమ్‌లలో పోటీలలో పాల్గొన్నారు. ఏవీఎన్ఎల్ యూనిట్ల స్థానాలు, ఏవీఎన్ఎల్ చైర్మన్స్ కప్ 2024 ప్రారంభ ఉత్సవాలు 20 సెప్టెంబర్ 2024న వెహికల్ ఫ్యాక్టరీ జబల్‌పూర్‌లో జరిగింది. తదనంతరం ఇతర ఏవి అనిల్ యూనిట్లు సంబంధిత ప్రదేశాలలో వివిధ రకాల గేమ్‌లను నిర్వహించాయి. ఇది మెదక్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో ముగింపు ఈవెంట్‌లతో ముగిసింది. 21 డిసెంబర్ 2024న, ఏవీఎన్ఎల్ శరత్ స్టేడియంలో ఏవీఎన్ఎల్ చైర్మన్స్ కప్ 2024 ముగింపు వేడుక జరిగింది. ఈ కార్యక్రమంలో బి.పట్నాయక్, ఎస్ఎస్ ప్రసా ద్, రంజన ప్రసాద్, ఏ కమిటీ సభ్యులు, యూనియన్లు, అసోసియేషన్లు, వర్క్ కమిటీ, జెసిఎం సభ్యులు, అన్ని ఏవిఎన్ఎల్ యూనిట్ల క్రీడాకారులు ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఫైబర్ లైన్ గుంతలతో ఇక్కట్లు

**హత్నూర, డిసెంబర్ 21(సిరిన్యూస్)** కంప్యూటర్ నెట్వర్క్,వేగవంతమైన ఇంటర్నెట్,మెరుగైన డేటా కమ్యూనికేషన్ కోసం వేస్తున్నఫైబర్ ఆప్టిక్ కేబుల్ లైన్ గుంతలతో ప్రయాణికులు బెంబేలెత్తుతున్నారు. మండల కేంద్రమైన హత్నూరలో దౌల్తాబాద్-జోగిపేట ప్రధాన రహదారిని ఆనుకుని దారి పొడుగునా ఫైబర్ లైన్ ఏర్పాటు కోసం తవ్విన గుంతలు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. ద్విచక్ర వాహనదారులు గుంతల్లో పడి గాయాల పాలవుతున్నారు.రోడ్డుపై ప్రయాణం చేసేందుకు జంకుతున్నారు.కౌన్యాల గ్రామానికి చెందిన ఓ వ్యక్తి శనివారం తన ద్విచక్ర వాహనంపై వెళ్తూ ప్రమాదవశాత్తు గుంతలో పడిపోగా అతనికి స్వల్ప గాయాలయ్యాయి.ఫైబర్ లైన్ వేసిన సదరు గుత్తేదారు గుంతలను పూడ్చి వేయకుండా నిర్లక్ష్యంగా వదిలేశాడని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత రోడ్లు-భవనాల శాఖ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని వాహనదారులు కోరారు.



# నాకూ వాటా కావాలి!

### అక్రమార్కులకు ముఖ్య నేతల హుకుం

- చీకటి దందాలే టార్గెట్‌గా అడుగులు
- పెట్టుబడి లేకుండా వాటా కావాలని ఒత్తిళ్లు
- పలు నియోజకవర్గాల్లో ఇసుక, మట్టి తవ్వకాలకు రేటు ఫిక్స్
- నేరుగా అసిస్టెంట్లతో కార్యకలాపాలు
- ఉమ్మడి జిల్లాలో కీలక నేతల నిర్వాహకం

(ప్రత్యేక ప్రతినిధి – సిరిన్యూస్)

నయాపైసా పెట్టుబడి పెట్టకుండా సంపాదించుకునే మార్గాలపై అధికార పార్టీకి చెందిన కొందరు ముఖ్యనేతలు దృష్టి సారించారు. ఇసుక, మట్టి, క్వారీల తవ్వకాలే టార్గెట్గా ధనార్జనకు తెరలేపారు. తమకు ప్రత్యేక వాటా ఇవ్వాలని..లేకుంటే వ్యవహారం నడవదని దందా నిర్వాహకులకు హుకుం జారీ చేస్తున్నారు. అవసరాల మేరకు పార్టీల కతీతంగా అక్రమార్కులను సైతం తమ మార్గంలోకి తెచ్చుకోవడమే కాకుండా వారికి పెద్దపీట వేస్తున్నారు. వారితో పాటు తమతమ ముఖ్య అనుచరులు, అసిస్టెంట్లతోనే అవినీతి, అక్రమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ పనుల కాంట్రక్టు, ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల్లో అయితే ఏమోగానీ, ఏకంగా చీకటి దందాల్లో వాటా కావాలని అక్ర



మార్కులను పలు నియోజకవర్గాల ముఖ్య నేతలు డిమాండ్ చేయడం ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా హాట్ టాపిక్గా మారింది.

ఉమ్మడి జిల్లాలో ప్రధానంగా సంగారెడ్డి, పటాన్చెరు, మెదక్, జహీరాబాద్, నర్సాపూర్ నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాలలో ఇసుక, మట్టి దందా యథేచ్ఛగా సాగుతోంది. ఇటీవల వర్షాల నేపథ్యంలో వాగుల్లో నీరు చేరడంతో తవ్వకాలు కొంత మేర నిలిచినా..చీకటి వేళ జేసీబీలు, హిటాచీ వంటి భారీ వాహనాలతో ఇసుకను తోడుతున్నట్లు సమాచారం. ఇదే అదనుగా పలు నియోజకవర్గాలకు చెందిన ముఖ్య నేతలు వాటా కావాలని ఆయా మండలాల్లో నమ్మిన బంట్లుగా పేరొందిన అనుచరుల ద్వారా దందా నిర్వాహకులపై ఒత్తిళ్ళు తెచ్చినట్లు తెలిసింది. ఈ మేరకు దందా చేస్తున్న వారిలో 70 శాతానికి పైగా అంగీకారం తెలుపగా, కొందరు ససేమిరా అని మొండికేసినట్లు సమాచారం. రెవెన్యూ సిబ్బంది ద్వారా లొంగని వారి వాహనాలు పట్టుకోవడం, కేసులు నమోదు చేయడంతో చేసేదేమీ లేక అంతా ఒకే చెప్పినట్లు వినికిడి. ఆ తర్వాత కొన్నిచోట్ల అభివృద్ధి పనులకు అనుమతుల పేరిట..మరికొన్ని చోట్ల అనుమతులు తీసుకోకుండా గుట్టుచప్పుడు కాకుండా ఇష్టారాజ్యంగా తవ్వకాలు చేపట్టడం, వందలాది సంఖ్యలో భారీ వాహనాలతో ఉమ్మడి జిల్లాతో పాటు హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాలకు ఇసుక తరలిస్తున్నట్లు సమాచారం.

### రేట్లు ఫిక్స్ చేసి మరీ..

ఒప్పందం కుదిరిన క్రమంలో ఇసుక దందాకు అడ్డులేకుండా పలు నియోజకవర్గాలకు చెందిన ముఖ్య నేతలు అన్నీ తామై ముందుకు సాగినట్లు తెలుస్తోంది. ఈ మేరకు రేట్లు ఫిక్స్ చేసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఆయా నియోజకవర్గాల్లో మండలాల వారీగా ఇసుక తవ్వకాలు జరుగుతున్న ప్రంతాలు, వాహనాల సంఖ్య ప్రకారం రూ.50వేల నుంచి రూ.లక్ష తగ్గకుండా ముఖ్య నేతలకు..,మండల లీడర్లకు రోజుకు రూ.5 వేల నుంచి రూ.10 వేలు, సహకరిస్తున్న పోలీసు, రెవెన్యూ సిబ్బందికి ఒక్కో వాహనానికి రూ.2 వేలు, నెలకు అదనంగా రూ.5 వేల నుంచి రూ.10 వేల చొప్పున ముట్టజెప్పేలా ఫిక్స్ చేసి వసూళ్ళు చేస్తున్నట్లు సమాచారం.

## ఘనంగా అంతర్జాతీయ తొలి ధ్యాన దినోత్సవం

- ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్

**సిద్దిపేట, డిసెంబర్ 21(సిరిన్యూస్)** ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో శనివారం తొలి ధ్యాన దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. పోలీస్ అధికారులు సిబ్బంది 300 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ ప్రపంచ ధ్యాన దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించడంతో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకి తొలి ధ్యాన దినోత్సవం నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు. తొలి ధ్యాన దినోత్సవం లో అధికారులు సిబ్బంది ఉత్సవంగా పాల్గొన్నారు. ధ్యానం మానసిక ప్రశాంతతకు బాగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజర్ సునీత, సిద్దిపేట ఏసిపి మధు, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసు దేవరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ధరణి కుమార్, చిన్నకోడూర్ ఎస్ఐ బాలకృష్ణ, సిద్దిపేట రూరల్ ఎస్ఐ అపూర్వ రెడ్డి, ఆర్ఎస్ఐ రోహిత్ పాల్గొన్నారు.





## సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె

- మూతపడ్డ మండల విద్యా వనరుల కేంద్రం

**కొల్చారం, డిసెంబర్ 21(సిరిన్యూస్)** గత 15 రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు తమ యొక్క ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని సమ్మె చేయడం జరుగుతుంది. సమ్మెలో భాగంగా జీవో కాపీ వచ్చేవరకు విధుల్లో చేరేది లేదని మండల విద్యా వనరుల కేంద్రానికి తాళం వేసి 13 రోజులుగా పూర్తి స్థాయిలో సమ్మెకు దిగారు. అయినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాలేదు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఇచ్చిన మాట ప్రకారం అందరినీ రెగ్యులర్ చేయాలని కొల్చారం మండల విద్యావనరుల కేంద్రంలోని ఉద్యోగులు డిమాండ్ చేశారు. లేదంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని చెప్పారు. ఇప్పటికీ ప్రభుత్వం మీద తమకు పూర్తి నమ్మకం ఉందని, సీఎం వెంటనే చొరువ తీసుకొని మా బతుకుల్లో వెలుగు నింపుతాడని ఆశిస్తున్నామని తెలిపారు.

# విద్యుత్ టవర్ ఎక్కి వ్యక్తి హల్‌చల్

- జగ్గారెడ్డి వస్తేనే కిందికి దిగిన వైనం



**సంగారెడ్డి టౌన్, డిసెంబర్ 21(సిరిన్యూస్)** తనకు ఉపాధి లేక తన కుటుంబం ఇబ్బందులకు గురవుతుందని సంగారెడ్డి లోని రాజంపేటకు చెందిన వెంకటేశ్ అనే వ్యక్తి 33/11 కేవీ విద్యుత్ స్తంభం ఎక్కి హల్‌చల్ చేశాడు. పట్టణంలోని విద్యుత్ కార్యాలయం ముందు గల టవర్‌పై ఎక్కి కిందికి దూకుతానని బెదిరింపు లేఖలు కిందికి వదలడంతో విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ఎంత వారించినా వినకుండా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి వస్తేనే కిందికి దిగుతానని భీష్మించడంతో సంగారెడ్డిలోనే ఉన్న జగ్గారెడ్డికి అధికారులు సమాచారం అందించారు. దీంతో స్పందించిన జగ్గారెడ్డి సంఘటన స్థలం వద్దకు వచ్చి నచ్చజెప్పడంతో కిందికి దిగాడు. దీంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. తనకు ఉపాధి లేక ఇబ్బందులకు గురవుతున్నానని చెప్పడంతో సహాయం చేస్తానని హామీనిచ్చి కుటుంబీకులకు అప్పగించి వెళ్ళిపోయారు.



# ఈవీఎం గోదాం తనిఖీ

**సిద్దిపేట, డిసెంబర్ 21(సిరిన్యూస్)** సిద్దిపేటలో జిల్లా కలెక్టరేట్ ప్రక్కన గల ఈవిఎం గోదాంను జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. గోదాం చుట్టూ జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్ తో కలిసి కలియ తిరిగారు. లాగ్ బుక్ చెక్ చేసి విజిటర్స్ రిజిస్టర్ లో సంతకం చేశారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం చుట్టు సిసి కెమెరాల పనితీరు, పోలీస్ అధికారులు నిరంతరం గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి మూడు నెలలకోమారు రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి గోదాం స్ట్రాంగ్ రూం తలుపులు తెరిచి లోపల అన్నింటిని చెక్ చేసి మళ్ళీ సీల్ వెయ్యాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట ఏఓ అబ్దుల్ రహమాన్ ఉన్నారు.




# అంతర్ రాష్ట్ర డ్రగ్స్ ముఠా అరెస్టు

## రూ. కోటి విలువైన డ్రగ్స్ పట్టివేత

- నూతన సంవత్సర వేడుకల కోసం హైదరాబాద్ లో విక్రయించేందుకు ప్రయత్నం
- ఇద్దరు నిందితుల అరెస్టు
- వివరాలు వెల్లడించిన సంగారెడ్డి ఎస్పీ చెన్నూరు రూపేష్

పటాన్‌చెరు, డిసెంబర్ 21(సిరిన్యూస్)::

నూతన సంవత్సర వేడుకల కోసం రాష్ట్ర రాజధాని హైదరాబాద్లో డ్రగ్స్ విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న అంతర్ రాష్ట్ర డ్రగ్స్ ముఠాను అరెస్టు చేసి కోటి రూపాయల విలువైన వెయ్యి గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్ ను స్వాధీనం చేసుకున్నట్లు సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్ తెలిపారు. శనివారం పటాన్చెరు పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ రూపేష్, నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీ చైతన్యలు కేసు వివరాలను వెల్లడించారు. ఈనెల 20వ తేదీ సాయంత్రం ఐదు గంటల సమయంలో స్తానిక పోలీసులకు, తెలంగాణ యాంటి నార్కోటిక్స్ బ్యూరో కు అందిన నమ్మదగిన సమాచారం మేరకు పటాన్చెరు మండల పరిధిలోని ఇస్నాపూర్ జాతీయ రహదారి సమీపంలో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తుండగా అదుపులోకి తీసుకొని విచారించడం జరిగిందని తెలిపారు. మహారాష్ట్ర రాజధాని ముంబైకి చెందిన అబ్దుల్ హమీద్ షేక్, ముఖేష్ దూబే అనే ఇద్దరు వ్యక్తులు నూతన సంవత్సర వేడుకల కోసం హైదరాబాద్ లోని కస్టమర్లకు విక్రయించేందుకు హైదరాబాద్ కు చెందిన షేక్ అమీర్ అనే వ్యక్తి కోసం వెయ్యి గ్రాముల నిషేధిత ఎండీఎంఏ డ్రగ్స్ ను తీసుకొని వచ్చినట్లు తెలిపారు. దీనిని ఢిల్లీలో ఉంటున్న జెమ్మీ, జిన్ని అనే ఇద్దరు నైజీరియన్ల వద్ద కొనుగోలు చేసినట్లు నిందితులు తెలిపారు. ఢిల్లీలో గ్రాముకి వెయ్యి రూపాయలకు కొనుగోలు చేసి హైదరాబాదులో రూ.4 వేల నుండి రూ.5 వేల రూపాయలకు విక్రయిస్తున్నారని తెలిపారు. వీరితో పాటు ముంబై కి చెందిన రాయిస్ ఖాన్ అనే వ్యక్తి సైతం నిషేధిత డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు నేరస్తుల ద్వారా తెలిసిందని ఎస్పీ రూపేష్ తెలిపారు. కాగా కొనుగోలుదారులను సైతం గుర్తించడం జరిగిందని, త్వరలోనే విచారించడం జరుగుతుందని తెలిపారు. నిందితుల నుండి స్వాధీనం చేసుకున్న డ్రగ్స్ విలువ బహిరంగ మార్కెట్లో కోటి రూపాయల విలువ ఉంటుందని తెలిపారు. ఎన్డిపిఎస్ చట్టం కింద ఇద్దరినీ అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఎవరైనా డ్రగ్స్ తయారు, రవాణా, విక్రయిస్తున్న సమాచారం తెలిస్తే వెంటనే జిల్లా నార్కోటిక్ బ్యూరో (8712656777) నెంబర్కు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు. ఈ సమావేశంలో నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీ చైతన్య, డీఎస్పీలు శ్రీధర్ (టీజీఎన్ఏబీ), రవీందర్ రెడ్డి, సీతారాం, సిఐలు వినాయక్ రెడ్డి, రమేష్ రెడ్డి, రాజు పాల్గొన్నారు.



# ప్రైవేట్ కు ధీటుగా అంగన్వాడీ విద్య

- ఆకట్టుకున్న చిన్నారుల ప్రదర్శన
- సీడీపీవో హేమ భార్గవి

**కౌడిపల్లి, డిసెంబర్ 21(సిరిన్యూస్)** అంగన్వాడి కేంద్రాలకు వచ్చే చిన్నారుల సృజనాత్మకతను వెలికి తీసేందుకే బాలమేళా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అలాగే ప్రైవేటు పాఠశాలకు ధీటుగా అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు ఆటా పాటలతో విద్యను అందిస్తున్నామని ఐసిడిఎస్ సిడిపిఓ హేమ భార్గవి తెలిపారు. శనివారం కౌడిపల్లి మండలం మహమ్మద్ నగర్ లో బాలమేళా కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్యమైన పౌష్టికాహారమే కాకుండా ఆటపాటలతో చిన్నపిల్లలు ప్రతిభను వెలికితీస్తున్నామని తెలిపారు. బాలమేళా కార్యక్రమం ప్రతి నాలుగవ శనివారం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు లక్ష్మి, సంతోష, సుల్తానా, మండల అంగన్వాడీ టీచర్లు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సెయింట్ పీటర్స్ పాఠశాలలో సుస్థిర అభివృద్ధిపై అవగాహన కార్యక్రమం

**సంగారెడ్డి టౌన్, డిసెంబర్ 21(సిరిన్యూస్)** సంగారెడ్డిలోని సెయింట్ పీటర్స్ పాఠశాలలో 'సుస్థిర అభివృద్ధి లక్ష్యం' కోసం కార్యక్రమం నిర్వహించారు. 2015 లో ఐక్యరాజ్యసమితి సభ్య దేశాలన్నీ స్థిరమైన అభివృద్ధి కోసం పేదరికం నిర్మూలించడం, అసమానతలు తగ్గించడం, పర్యావరణాన్ని రక్షించడం లక్ష్యంగా పెట్టుకుని 2030 నాటికి వాటిని సాధించడానికి ప్రపంచ దేశాలు కృషి చేస్తున్నాయి. మన వంతు ప్రయత్నంగా భావించి విద్యార్థుల్లో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సెయింట్ ఆంథోనీస్ విద్యాసంస్థల చైర్మన్ ఆంథోనీ రెడ్డి విద్యార్థులను తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ "ఈ లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్కరి పాత్ర ఉందని, అందుకోసం మనం విద్యార్థులను ప్రోత్సహించాలని, అప్పుడే పిల్లల భవిష్యత్తు అద్భుతంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈదర ఇన్నారెడ్డి, ప్రిన్సిపల్, కరస్పాండెంట్ రవి కుమార్ రెడ్డి, లీడ్ అకాడమీ ఎక్సలెంట్ మేనేజర్ వరలక్ష్మి పాల్గొన్నారు.





# అమిత్ షా రాజీనామా చేయాలి

- అంబేద్కర్‌ను అవమానిస్తే జాతిని అవమానించినట్లే..!
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి
- సంగారెడ్డిలో కాంగ్రెస్ భారీ ర్యాలీ

**సంగారెడ్డి టౌన్, డిసెంబర్ 21(సిరిన్యూస్)** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేసి బేషరతుగా దేశ ప్రజలను క్షమాపణ కోరాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన సంగారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక ఐబీ నుండి పాత బస్టాండ్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ..రాజ్యాంగ నిర్మాతగా అంబేద్కర్‌కు అపూర్వమైన గౌరవం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అయితే బీజేపీ అవమాన పరుస్తుందన్నారు. అంబేద్కర్ ను తలచుకోవడం ఈ దేశ ప్రజల బాధ్యతని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం వారి భవిష్యత్ కు బాటలు వేసేందుకు సమాన హక్కులు కల్పించాలని అంబేద్కర్ కృషి చేశారని, అలాంటి వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. బీజేపీ రాజ్యాంగాన్ని మార్చేసి నియంతృత్వ రాజకీయాలు చేయాలని చూస్తుందన్నారు. ఈ విషయంలో రాజ్యాంగాన్ని కాపాడేందుకు రాహుల్ గాంధీ పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్నారని, ఇది చూసి బీజేపీకి భయం పట్టుకుందన్నారు. వెంటనే హోం మంత్రి రాజీనామా చేసి దేశ ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చేపట్టాలన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ర్యాలీలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, నాయకులు తోపాజి అనంత కిషన్, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉపరాష్ట్రపతి పర్యటన విజయవంతం చేయాలి

**మెదక్ ప్రతినిధి, డిసెంబర్ 21(సిరి న్యూస్)** ఉప రాష్ట్రపతి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలను సిఎస్ శాంతికుమారి అదేశించారు. ఈనెల 25వ తేదీన కౌడిపల్లి మండలం తునికిలో గల కృషి విజ్ఞాన కేంద్రంలో జరిగే కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి హాజరుకానున్నారని, పర్యటన కోసం అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని ఆమె ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి తన కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డితో మాట్లాడారు. ఉపరాష్ట్రపతి పర్యటనలో ఏలాంటి లోటుపాట్లు లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి పర్యటన మధ్యాహ్నం 2:15 నుంచి 4:15 వరకు రెండు గంటల పాటు మెదక్ జిల్లాలో ఉంటుందని, ఈ కార్యక్రమానికి పోలీసు, వైద్య ,ఆర్అండ్ బి, ఇతర శాఖల సమన్వయంతో పనిచేస్తామన్నారు. ట్రాఫిక్ నియంత్రణ చేసి, పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, డయాస్ ను అలంకరిస్తామని, కృషి విజ్ఞాన కేంద్రంలో ఉపరాష్ట్రపతి ఆర్గానిక్ వ్యవసాయంపై ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలిస్తారని, ఆర్గానిక్ వ్యవసాయం చేస్తున్న రైతులతో నేరుగా మాట్లాడతారని, అత్యవసర వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నామని కలెక్టర్ సిఎస్ శాంతి కుమారికి వివరించారు. అనంతరం జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి పర్యటనకు పటిష్టమైన భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని సీఎస్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గిరిజన బిడ్డలకు అపూర్వ గౌరవం

### నేషనల్ బాల రంగ్ ఫెస్టివల్ కు తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం చేసిన పాపన్నపేట విద్యార్థులు

**మెదక్ ప్రతినిధి, డిసెంబర్ 21(సిరిన్యూస్)** వివిధ రాష్ట్రాల సంస్కృతి సంప్రదాయాలు విలువలు అందరికీ విస్తరించాలన్న ఉద్దేశంతో కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మధ్య ప్రదేశ్ లోని భోపాల్ లో నేషనల్ బాల రంగ్ ఫెస్టివల్ ను డిసెంబర్ 21 ,22 తేదీలలో నిర్వహించడం జరిగింది. ఈ సాంస్కృతిక వేడుకకు తెలంగాణ రాష్ట్రం నుండి మెదక్ జిల్లా పాపన్నపేట ఉన్నత పాఠశాల విద్యార్థులు గిరిజన సంప్రదాయాన్ని నృత్య రూపంలో ప్రదర్శించారు .చక్కని వేషధారణతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఎలాంటి రికార్డింగ్ ను వాడకుండా విద్యార్థులే వాయిద్యాలను వాయిస్తూ, సేవాలాల్ పాట పాడుతూ తీజ్ పండుగ ప్రాశస్త్యాన్ని ప్రదర్శించారు. మొత్తం 29 రాష్ట్రాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. వారి వెంట రాష్ట్ర కల్చరర్ కో ఆర్డినేటర్ గిరి, ఈ నృత్యానికి కొరియోగ్రఫీ చేసిన తెలుగు ఉపాధ్యాయులు అంజాగౌడ్ , ఉపాధ్యాయులు కృష్ణ కాంత్ , ఇందిర ఉన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ మాట్లాడుతూ జాతీయ స్థాయి లో నృత్య ప్రదర్శన చేసే అవకాశం రావడం పాఠశాలకు దక్కిన అపూర్వమైన గౌరవమని అన్నారు. .జాతీయ స్థాయిలో నృత్య ప్రదర్శన చేసిన విద్యార్థులను జిల్లా విద్యాశాఖాధికారి రాదాకిషన్ ,ఏఎంవో సుదర్శన మూర్తి ,మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి ,మండల విద్యాభిమానులు అభినందించారు.





# నేడు మెదక్ జిల్లాకు గవర్నర్ రాక

## ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ రాహుల్‌రాజ్

**మెదక్ ప్రతినిధి, డిసెంబర్ 21(సిరిన్యూస్)** తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కొల్చారం మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలకు విచ్చేసి విద్యార్థులతో మాట్లాడనున్నారు. గవర్నర్ పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ గవర్నర్ పర్యటన దృష్ట్యా విద్యాలయంలో అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. విద్యాలయంలో వంటగది, భోజనశాల, గ్రంథాలయం తో పాటు అన్ని ప్రాంతాలను పరిశీలించారు.. అనంతరం పవిత్ర పుణ్య క్షేత్రమైన శ్రీ ఏడుపాయల వనదుర్గా మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొననున్నారు. అక్కడి నుండి మెదక్ చర్చి చేరుకొని ప్రార్థనల్లో పాల్గొంటారు. గవర్నర్ పర్యటన కార్యక్రమంలో ఎటువంటి లోటుపాట్లు తలెత్తకుండా అధికారులు తగు చర్యలు తీసుకొంటున్నారని కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు



# ఆశావహ దృక్పథంతోనే గొప్ప విజయాలు సాధ్యం!

- మెరుగైన సమాజ స్థాపనలో న్యాయవ్యవస్థ పాత్ర కీలకం
- విశ్వభారతి లా కాలేజ్ కరస్పాండెంట్ రవి అనంత

**పటాన్‌చెరు, డిసెంబర్ 21(సిరిన్యూస్)** గొప్ప విజయాలు సాధించే క్రమంలో ఎన్నో అవాంతరాలు ఎదురవుతుంటాయని, వాటిని ఓపికగా అధిగమిస్తేనే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలమని విశ్వభారతి లా కాలేజ్ కరస్పాండెంట్ రవి అనంత అన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలోనూ ఎన్నో ఆటుపోట్లు సహజమన్నారు. శత్రువులు సృష్టించే అడ్డంకులను విజయ సోపానాలుగా మార్చుకొని ముందడుగు వేయాలన్నారు. పటాన్ చెరు మండలం ముత్తంగిలోని విశ్వభారతి లా కాలేజ్ లో 'ఫ్రెషర్స్ డే' వేడుకలు శనివారం అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రవి అనంత ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఓటమికి కుంగిపోకుండా ధైర్యంగా ముందడుగు వేసిన వారే జీవితంలో గొప్ప స్థాయికి చేరుకుంటారన్నారు. ఈ విద్యాసంవత్సరం నుంచి తమ కళాశాలలో తొలి రెండు స్థానాల్లో నిలిచిన వారికి స్వర్ణ, రజత పతకాలను అందించాలని నిర్ణయించామన్నారు. తమ తల్లి స్మారకార్థం విద్యార్థులను ప్రోత్సహించేలా ఈ పతకాలను ఇవ్వనున్నట్లు ఆయన వివరించారు. చదువుతోనే ఉన్నత స్థానాలకు ఎదగొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భవాని, ఫ్యాకల్టీ స భ్యులు తేజశ్రీ, అన్వీ, కీర్తి, రమ్యశ్రీ పాల్గొన్నారు.



### ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

జూనియర్ విద్యార్థులను ఆహ్వానిస్తూ సీనియర్ విద్యార్థులు ఏర్పాటు చేసిన ఈ ఫ్రెషర్స్ పార్టీ ఆద్యంతం ఉత్సాహంగా సాగింది. పాటలు పాడుతూ, డ్యాన్సులు చేస్తూ విద్యార్థులు సందడి చేశారు. ఆసక్తికరంగా సాగిన గేమ్స్ లోనూ విద్యార్థులు తమ ప్రతిభ చాటుకున్నారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.